కురవి: సమావేశంలో మాట్లాడుతున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

రేపు కురవికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

- వీరభద్రస్వామిని దర్శించుకోనున్న జాగృతి నేత
- ఘనంగా స్వాగతం పలకాలి..
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- కార్యకర్తలతో సన్నాహక సమావేశం

కురవి/డోర్నకల్/మరిపెడ, ఫిబ్రవరి 22 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈనెల 24వ తేదీన కురవి మండలకేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దర్శనానికి రానున్నట్లు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తెలిపారు. కవిత పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం కురవి మండలంలోని అయ్యగారిపల్లి, డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల క్రాస్ రోడ్డు సాయి ఫంక్షన్‌హాల్, మరిపెడ పురపాలక సంఘం పరిధిలో ముఖ్యకార్యకర్తలు, నాయకులతో రెడ్యానాయక్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు దర్శనానికి విచ్చేస్తారని, కార్యకర్తలు, నాయకులు ఘనస్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. కురవిలో స్వామి వారి దర్శనంతోపాటు దంతాలపల్లి మండలంలోని రామానుజపురం గ్రామంలో పర్యటిస్తారని తెలిపారు. కురవిలో బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, గుగులోత్ రవి, కాంపల్లి సొసైటీ చైర్‌పర్సన్ కొండపల్లి శ్రీదేవి, దొంగలి నర్సయ్య, వెంకట్‌రెడ్డి, బోజ్యానాయక్, గంగాధర్‌రెడ్డి, కొణతం విజయ్, పెద్ది వెంకన్న, రాజునాయక్, కృష్ణమూర్తి, యతిరాజ్, నాగేశ్వర్‌రావు, రమేశ్, మధు, వెంకన్న, చంద్రారెడ్డి, సైదులు, రాము పాల్గొన్నారు. డోర్నకల్‌లో మాజీ ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, మాజీ ఎంపీటీసీ బానోత్ శంకర్ కోటి, మాజీ సర్పంచులు బానోత్ పాండునాయక్, బాలాజీ, వార్డు మాజీ కౌన్సిలర్లు పోటు జనార్దన్, బోరగళ్ల శరత్‌బాబు, బీఆర్ఎస్ నాయకులు కొత్త వీరన్న, దేవీశంకర్, మధు, నూకల ఉపేందర్, పిట్టల శ్రీను, తేజావత్ రమేశ్, గౌస్, రమేశ్, కో ఆప్షన్ మాజీ సభ్యులు షేక్‌అజిత్‌మియా, రాంభద్రం పాల్గొన్నారు. మరిపెడలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, గుగులోత్ వెంకన్న, రాంబాబు, రవీందర్, పీవీఎన్ శాస్త్రి, తాళ్లపల్లి రఘు, లక్ష్మిరెడ్డి, గండి మహేశ్, గండి పుల్లయ్య, హరి, సుదర్శనరెడ్డి, పానుగోత్ వెంకన్న, బాలాజీ,రెడ్డి, ముఖేశ్, కృష్ణ, పేపర్ శీను, లాల్‌సింగ్, భరత్, పట్ల మల్లయ్య, పరశురాములు, సమ్మయ్య, కుమారస్వామి, రాములు, యాక్షాలి, మాక్సుద్, నరేశ్, రాజీవ్, ప్రవీణ్, సతీశ్ పాల్గొన్నారు.

ప్రతిభ ఎవరి సొత్తూ కాదు : డీఈవో

డోర్నకల్/గార్ల, ఫిబ్రవరి 22 : ప్రతిభ ఎవరి సొత్తూ కాదని, చదువులో ధనిక, పేద అనే భేదం ఉండదని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం డోర్నకల్ మండలంలోని చిల్కోడు మోడల్ స్కూల్‌లో వార్షికోత్సవ దినోత్సవం వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మోడల్ స్కూల్‌లో పదో తరగతిలో మంచి గ్రేడ్ పొంది బాసర ఐఐఐటీ సీటు సాధిస్తున్నారని తెలిపారు. అనంతరం డీఈవో రవీందర్‌రెడ్డి, ఏఎంవో ఆజాద్, ఎంఈవో అంగోత్ లక్ష్మాను మెమెంటో అందించి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణభాను, కాంప్లెక్స్ హెచ్ఎం వీరభద్రరావు, మన్నెగూడెం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం విత్తనాల సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే, గార్ల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను డీఈవో రవీందర్‌రెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను అభినందించారు. జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో ఏఎంవో ఆజాద్, హెచ్ఎం మాలోత్ శివనాయక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED
★Wanted Helper for Cloth Showroom in Hyderabad. Food and Staying Facility is available.
Call: 9000321282, 9849409986.
NT-09041_All

వృద్ధాశ్రమము
★హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర:
సెల్: 9949189357, 7287998022
NTW-332460

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SSC సర్టిఫికెట్లు పోయినవి
నేను, మాడిశెట్టి అఖిల D/o రవి, వృత్తి: విద్యార్థిని R/o భీమారం, మం॥ హన్మకొండ. తేది.11-02-2025న హైదరాబాద్ వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో ఖాజీపేట రైల్వేస్టేషన్‌లో దిగి భీమారం వెళ్లే సమయంలో నాయొక్క SSC MEMO, Study Certificates పోయినవి. ఎంత వెతికిననూ దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన చో సంప్రదించగలరు. సెల్ నెంబర్:
9121666096

HOUSE FOR SALE

★45 చ.గ.ల G+2 ఫర్నిషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్.
సెల్: 9391565095/W: +18474431516.
NTW-6554

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్

★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు.
సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

PLOT FOR SALE
★రాయగిరి కమాన్ దగ్గరలో వనమాలి టౌన్‌షిప్‌లో 133 Sq.yds., E/F ప్లాట్, 30 Ft. Road, LRS Rs. 1,000/- Paid, గజం: 6,000/-. Ph: 8897542838.
NT-1796

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

లేబర్ ఆఫీసులో అధికారుల కొరత

ఇక్కట్లు పడుతున్న ప్రజలు

లేబర్ ఆఫీసు ఎదుట నిరీక్షిస్తున్న స్థానికులు

తొర్రూరు, ఫిబ్రవరి 22 : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణం టీచర్స్ కాలనీలోని లేబర్ కార్యాలయం మూసి ఉండటంతో కార్మికులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. లేబర్‌కార్డుల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారుల స్పందన లేకపోవడంతో వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లేబర్ కార్యాలయంలో ఉన్న ఏఎల్‌వో (అసిస్టెంట్ లేబర్ అధికారి) స్వచ్ఛందంగా వచ్చిన కార్మికులకు లేబర్ కార్డు మంజూరు చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. మీ సేవా ద్వారా లేబర్ కార్డు తీసుకోవాలంటే కేవలం రూ.110 మాత్రమే ఖర్చవుతుంది. కానీ, కార్యాలయంలో అధికారుల ద్వారా లేబర్ కార్డు చేయించుకోవాలంటే రూ.500నుంచి రూ.800 వరకు ఖర్చవుతున్నదని కార్మికులు వాపోతున్నారు.

సిబ్బంది లేక ప్రజలు అవస్థలు..

తొర్రూరు లేబర్ కార్యాలయంలో అటెండర్, సిస్టమ్ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్, ఏఎల్‌వో లాంటి కీలక సిబ్బంది లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో లేబర్ అధికారి ఏసీబీకి పట్టుబడిన తర్వాత ఈ కార్యాలయం నిర్లక్ష్యంగా మారిందని, అప్పటి నుంచి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు.

తలుపులపై ఆశ్చర్యకరమైన ప్రకటన..

లేబర్ కార్యాలయం తలుపులపై ''ఈ కార్యాలయంలో సిబ్బంది లేరు, ఒక ఏఎల్‌వో మాత్రమే ఉన్నారు. ఆయన కూడా కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్‌కు వెళ్లారు'' అని రాసి ఉండటంతో కార్మికులు ఆశ్చర్యానికి గురయ్యారు. తమకు లేబర్ కార్డులు మంజూరయ్యే అవకాశమే లేకుండా పోయిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా లేబర్ కార్యాలయంలో తగిన సిబ్బందిని నియమించి, కార్మికుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు. లేబర్‌కార్డు కోసం అవినీతి రహిత వ్యవస్థను తీసుకురావాలని, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

10 సార్లు లెటర్లు పెట్టాను..

రవి, అసిస్టెంట్ లేబర్ అధికారి, తొర్రూరు

సిబ్బంది కొరతపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలిస్తున్నాం. కొన్ని నెలలుగా ఈ సమస్యను ఎమ్మెల్యే, ఎంపీ, కమిషనర్, సీఈవో దృష్టికి తీసుకెళ్లాం. అధికారులకు నివేదికలు పంపినప్పటికీ, సిబ్బంది నియామకంపై వారి నుంచి ఎటువంటి స్పందన లేదు. అదేవిధంగా, లేబర్‌కార్డుల కోసం అధిక చార్జీలు వసూలు చేస్తున్న విషయంపై దృష్టి సారిస్తాం.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

గూడూరు, ఫిబ్రవరి 22 : ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యలో వారి ఉన్నతికి తోడ్పడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శనివారం మండలంలోని బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలను, మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల పరిసరాలను, వంట గదులను పరిశీలించారు. అనంతరం వంటగదిలో వర్కర్లకు పలు సూచనలు చేశారు. పాఠశాల రిజిస్టర్లను పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. అనంతరం అయోధ్యపురం గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, ఎంపీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రతి రోజూ చెత్త సేకరణ చేయాలి..

మహబూబాబాద్ రూరల్ : మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని వార్డులలో ప్రతి రోజూ చెత్త సేకరణ చేయాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శనివారం పట్టణంలో పలు కాలనీలో చెత్త సేకరణ విధానాన్ని ఆయన పరిశీలించారు. చెత్త సేకరణ, ట్రాలీల ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలింపుపై కమిషనర్ రవీందర్‌ను అడిగి తెలుకున్నారు. అనంతరం పారిశుధ్య కార్మికుల సమస్యలు తెలుకున్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, రాజేశ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ క్రాంతి పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులపై పరిశీలన

నెల్లికుదురు, ఫిబ్రవరి 22 : త్వరలో జరుగనున్న పదో తరగతి పరీక్షల కోసం మండల కేంద్రంలోని రెండు పరీక్ష కేంద్రాలను శనివారం ఎంఈవో ఏ రాందాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఈవో ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు పరిశీలించినట్లు తెలిపారు. నివేదికను డీఈవోకు సమర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం 10వ తరగతి పరీక్షలపై టీషార్టు ద్వారా కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎంప్ల సీహెచ్ జీవన్‌కుమార్, ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో రేషన్ బియ్యం అందించాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 22 : రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు నిర్ణీత సమయంలో రేషన్‌బియ్యం అందించాలని తహసీల్దార్ నాగరాజు సూచించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్‌డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1నుంచి 20వ తేదీ వరకు రేషన్ దుకాణం తెరిచి ఉంచి బియ్యం అందించాలన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 22 : అమ్మాయిలను వేధిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని షీ టీం ఎస్సై సునంద అన్నారు. శనివారం మండలపరిధిలోని ముత్యాలమ్మగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వ్యక్తిగత విషయాలను, ఫొటోలను సోషల్‌మీడియాలోగానీ ఇతరులకు షేర్ చేయరాదన్నారు. ఒకవేళ ఎవరైన బ్లాక్ మెయిల్ చేస్తే భయపడకుండా షీ టీమ్‌ను సంప్రదించాలని, షీ టీముకు ఇచ్చిన సమాచారం గోప్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మొగిలయ్య, షీటీమ్ సిబ్బంది అరుణ, పార్వతి, భరోసా నుంచి జయశ్రీ, బేబీ పాల్గొన్నారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 22 : తెలంగాణ ప్రభుత్వ గురకుల ప్రవేశ పరీక్షను నేడు నిర్వహించనున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 సంవత్సరంలో 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం ఉదయం 11గంటలకు పట్టణ శివారు అనంతారం తెలంగాణ సాంఘిక సంక్షేమ ఫార్మసీ కళాశాలలో నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరై పరీక్ష రాయాలని తెలిపారు.

వీరభద్రస్వామివారికి కుంభ హారతి అందజేత

కురవి, ఫిబ్రవరి 22 : కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారికి ఖమ్మం పట్టణానికి చెందిన వేదం నరేశ్‌కుమార్‌శర్మ అనే భక్తుడు శనివారం 300 గ్రాముల వెండి కుంభ హారతిని అందజేశారు. ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, బాలగాని శ్రీనివాస్‌ల సమక్షంలో ఆలయ ఈవో సత్యనారాయణకు అందజేశారు.

మెగా హెల్త్ క్యాంపు

బయ్యారం, ఫిబ్రవరి 22 : మండలంలోని నామాలపాడులో సంపూర్ణ సురక్ష కేంద్ర ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ గంధంపల్లి పీహెచ్‌సీ, కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలో నిర్వహించిన ఈ మెగా హెల్త్ క్యాంపులో 284మందికి బీపీ షుగర్, చెవి, ముక్కు, గొంతు, స్త్రీ వైద్య నిపుణులతో స్త్రీలకు పరీక్షలు చేశామన్నారు. అదేవిధంగా శ్రీ సత్య లైన్స్ ఐ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రవణ్‌కుమార్, వైద్యులు డాక్టర్ కీర్తి, ఉస్మాన్, సాగర్, వరుణ్, శివ, పృథ్వీ, హెల్త్ ఎడ్యుకేటర్స్ కేవీ రాజు, పురుషోత్తం, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్‌టీఈపీ కోఆర్డినేటర్ నీలిమ పాల్గొన్నారు.

పోలింగ్ సెంటర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

గంగారం, ఫిబ్రవరి 22 : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ సెంటర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)వీర బ్రహ్మచారి అధికారులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ సెంటర్‌ను మండల అధికారులతో కలిసి ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు. అన్ని వసతులు సమకూర్చాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో అప్పారావు, ఏటీడీవో భాస్కర్, పాఠశాల హెచ్ఎం కాంతారావు, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాసంగిలో వరిని నేరుగా విత్తుకోవాలి

జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల

వరిపంటను పరిశీలిస్తున్న అధికారులు

కురవి, ఫిబ్రవరి 22 : యాసంగి సాగు చేసే రైతులు వరి పంటను నేరుగా విత్తుకోవడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల అన్నారు. సీరోలు మండలం కాంపల్లి గ్రామంలో ఆహార భద్రత పథకం ద్వారా సాగుచేస్తున్న వరిపంటను శనివారం ఆమె పరిశీలించారు. నేరుగా వరిని విత్తుకోవడం వలన కూలీల సమస్యతోపాటు ఖర్చులు ఆదా అవుతాయన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి చాయారాజ్, ఏఈవో నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి..

విద్యార్థులకు మెనూప్రకారం భోజనం అందించాలని డీఏవో విజయనిర్మల అన్నారు. సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ స్కూల్, కాలేజీని శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదిలో స్టాక్, సరుకులు, వంట సామగ్రిని పరిశీలించారు. స్టోర్ రూమ్, వంటగది పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో సీరోలు ఎంపీడీవో గౌస్, తహసీల్దార్ శారద, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

కేసముద్రం : కల్వలలో స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు

కేసముద్రం/నర్సింహులపేట/చిన్నగూడూరు/దంతాలపల్లి, ఫిబ్రవరి 22 : కేసముద్రం మండలంలోని కల్వల, కేసముద్రం విలేజ్ హైస్కూల్‌లో, నర్సింహులపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో, చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక పాఠశాలలో, దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. కేసముద్రంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు బండారు నరేందర్, వెంకట్రామ నర్సయ్య, నర్సింహులపేటలో హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీను, వేణుగోపాల్, శ్వేత,జగన్, యాకన్న, యాకసాయి, కుమ్మరికుంట్ల జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం వెంకటరాజయ్య, ఉపాధ్యాయులు వెంకన్న, రమేశ్,యాకమల్లయ్య పాల్గొన్నారు.

చోరీ కేసును ఛేదించిన పోలీసులు

రూ.1,50,000నగదు, 80 గ్రాముల బంగారం స్వాధీనం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 22 : పట్టణంలో జరిగిన చోరీని పోలీసులు ఛేదించి రూ.1.5లక్షల నగదు, 80గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. శనివారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ తిరుపతిరావు వెల్లడించారు. పరకాల సుశీల తన ఇంట్లో దొంగతనం జరిగిందని చేసిన ఫిర్యాదు మేరకు టౌన్ సీఐ దేవేందర్‌కు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. దొంగతనం జరినప్పటి నుంచి తన ఇంట్లో పని చేసే ఏటిగడ్డ తండాకు చెందిన బానోత్ సుగుణ పనికి రాక పోవటంతో అనుమానంతో ఆమెను విచారించినట్లు తెలిపారు. సుగుణ తనే దొంగతనం చేసినట్లు ఒప్పుకుందన్నారు. ఇంట్లో పనికి పోతున్న క్రమంలో పట్టణంలోని ఆటో డ్రైవర్ ఉప్పలి నవీన్ పరిచయం కావటంతో అతని సాయంతోనే ఇంట్లో దాచిపెట్టిన నగదు, బంగారాన్ని ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. డబ్బులను శాకుల శివమణి వద్ద దాచిపెట్టినట్లు తెలిపారు. దొంగతనానికి సహకరించిన ఉప్పలి నవీన్, జుజురియా సంతోష్, బానోత్ శంకర్, శివమణిపై కేసు నమోదు చేసి, వారి నుంచి రూ.1,50,000నగదు, 80గ్రాముల బంగారం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

బంగారాన్ని అపహరించిన దొంగ స్వాములు

దొంగ స్వాములు

పెద్దవంగర, ఫిబ్రవరి 22 : ఓ వ్యక్తిని బురడీకొట్టి బంగారం, నగదు ఎత్తుకెళ్లిన ఘటన ఆలస్యంగా మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. శనివారం బాధితురాలు సముద్రాల శోభ తెలిపిన వివరాల ప్రకారం... స్వామి వేషధారణలో భిక్షాటనకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి వచ్చారన్నారు. కుటుంబంలో సమస్యలు ఉన్నాయంటూ ఏదో మాయ చేయడంతో స్పృహ తప్పి పడిపోయానన్నారు. మేలుక వచ్చి చూసే సరికి ఒంటిపై గల బంగారంతో పాటు ఇంట్లోని నగదు సైతం అపహరించారని తెలిపారు. దీనిపై ఎస్సై క్రాంతికిరణ్‌ను వివరణ కోరేందుకు ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదు. సీఐ గణేశ్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న వామపక్షాల నాయకులు

తొర్రూరు ఫిబ్రవరి 22: తొర్రూరు ప్రాంత సమస్యలపై వామపక్ష పార్టీల నాయకులు దశలవారీ పోరాటాన్ని ఉధృతం చేయనున్నట్లు ప్రకటించారు. శనివారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఆర్డీవో గణేశ్‌కు వినతి పత్రం అందజేశారు. సీపీఐ రాష్ట్ర నాయకుడు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఎం జిల్లా నాయకుడు బొల్లం అశోక్, సీపీఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రిని పట్టణ కేంద్రంలో నిర్మించాల్సిన అవసరం ఉందని కోరారు. నిధుల కొరత ఉంటే వామపక్షాలు సహాయం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఓమ భిక్షపతి, సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, సీపీఐ మండల నాయకులు బందు మహేందర్, కిరణ్, వీరన్న, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాతా తెరిస్తేనే పింఛన్లు..!

- డబ్బులు ఇవ్వకుండానే ఇబ్బందులు పెడుతున్నారు..
- ఆరోపిస్తున్న లబ్ధిదారులు
- అదేమీ లేదంటున్న పోస్టు మాస్టర్

తొర్రూరు, ఫిబ్రవరి 22 : కొత్త ఖాతా తెరిస్తేనే పింఛన్లు ఇస్తానని వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటన మండలంలోని చర్లపాలెం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన లబ్ధిదారులు పింఛన్ల కోసం స్థానిక పోస్టుమాస్టర్ వద్దకు వెళ్లారు. సదరు పోస్టు మాస్టర్ కొత్త ఖాతా తెరిస్తేనే పింఛను డబ్బులు ఇస్తామని, లేదంటే ఇవ్వనని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు లబ్ధిదారులు ఆరోపించారు. ఒక పోస్టాఫీస్‌కు 250కొత్త ఖాతాలు తెరవాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయని తమను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వారు తెలిపారు. కొత్త ఖాతా తెరువాలంటే రూ.500 కావాలని, అన్ని డబ్బులుపెట్టి ఖాతా తెరువలేమని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమకు పింఛను డబ్బులు ఇప్పించాలని వారు కోరుతున్నారు. దీనిపై బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కే జ్యోతి మాట్లాడుతూ గ్రామంలో పోస్ట్ ఆఫీస్ నడవాలంటే ఆ గ్రామానికి 250 కొత్త ఖాతాలు తెరవాలని, లేదంటే పోస్ట్ ఆఫీస్ మూసివేస్తారని తెలిపారు. వృద్ధుల పింఛన్లు ఆపలేదని, ఖాతాలు తెరవాలని సూచించినట్లు తెలిపారు. కచ్చితంగా ఖాతా తెరవాలని ఎవరినీ ఇబ్బందిపెట్టలేదన్నారు. ఇద్దరు యువకులు మధ్యం మత్తులో ఈ విషయమై గొడవ సృష్టించారన్నారు. ఆఫీసులోని ఫర్నిచర్, ఫైళ్లను చిందరవందర చేసే ప్రయత్నం చేశారని, ఈ ఘటనపై అధికారులకు నివేదించినట్లు జ్యోతి తెలిపారు.

యూరియాకు కొరత లేదు

తొర్రూరు, ఫిబ్రవరి 22 : తొర్రూరు మండలంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆంద